తెలుగు దినపత్రిక

డైలీ రిపోర్ట్

DAILY REPORT

## సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు కీలక సూచన



కాంగ్రెస్ మోసాలపై పోరాటానికి అందరూ సిద్ధం కావాలంటూ ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో 50 లక్షల ఉపాధి జాబ్ కార్డులు ఉంటే.. కోటి 2 లక్షల మంది పని చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామన్నారని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను పది లక్షల మందికి పరిమితం చేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు.

సంపుటి 1 సంచిక :161 ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదరాబాద్ మంగళవారం 14-01-2025 వెల: 5/రూ.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్




హైదరాబాద్, జనవరి 13 (డైలీ రిపోర్ట్): దేశ రాజధాని ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళుతున్నారు. కుటుంబ సమేతంగా వెళుతున్న ఆయన.. బుధవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. సీఎంతో పాటుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఇతర ముఖ్య నాయకులూ హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలోనే అందరూ మంగళవారం సాయంత్రమే ఢిల్లీకి బయలుదేరి వెళుతున్నారు. బుధ, గురువారాల్లో ఢిల్లీలోనే ఉంటున్న సీఎం రేవంత్.. కేంద్రమంత్రులను కలిసి వివిధ అభివృద్ధి పనులకు నిధులను కోరనున్నారు. కేంద్రమంత్రులను కలిసేటప్పుడు ఆయా శాఖల మంత్రులూ సీఎం వెంట ఉంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రానికి చెందిన ముఖ్య నాయకులంతా బుధ, గురు వారాల్లో ఢిల్లీలోనే ఉంటున్న నేపథ్యంలో అధిష్ఠానం పెద్దలనూ కలిసి మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం కూర్పు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలపైనా చర్చించేందుకు అవకాశముందని వెల్లడించాయి. అనంతరం గురువారం (ఈ నెల 16వ తేదీ) రాత్రి.. కుటుంబ సమేతంగా సీఎం సింగపూర్‌కు బయలుదేరి వెళ్తారు. ఆయన అక్కడి స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించనున్నారు.

- రాష్ట్రానికి చెందిన ముఖ్య నాయకులంతా బుధ, గురు వారాల్లో ఢిల్లీలోనే ఉంటున్న నేపథ్యంలో అధిష్ఠానం పెద్దలనూ కలిసి మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం కూర్పు,
- నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలపైనా చర్చించేందుకు అవకాశముందని వెల్లడించాయి.
- అనంతరం గురువారం (ఈ నెల 16వ తేదీ) రాత్రి.. కుటుంబ సమేతంగా సీఎం సింగపూర్‌కు బయలుదేరి వెళ్తారు. ఆయన అక్కడి స్పోర్ట్స్ యూనివర్సిటి

# శంకర్‌పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షుడిగా దయాకర్ రెడ్డి



**శంకర్పల్లి , (డైలీ రిపోర్ట్ ) , జనవరి 13:**

శంకర్‌పల్లి మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షుడిగా సింగాపురం వార్డుకు చెందిన దయాకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మున్సిపల్ ప్రెసిడెంట్ గా నియమించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో బిజెపి పార్టీని పట్టణ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# మూగజీవులకు మినీ గోకులం షెడ్లు

నందిగామ మండలం తక్కెళ్ళపాడు, చెరుకుంపాలెం పెద్దవరం, గ్రామంలో మినీ గోకుల షెడ్డులు ప్రారంభం.
చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపిన తక్కెళ్ళపాడు, చెరుకుంపాలెం, పెద్దవరం గ్రామ ప్రజలు.



**నందిగామ , (డైలీ రిపోర్ట్ ) , జనవరి 13:**

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం , తక్కెలపాడు, చెరుకుమ్మపాలెం, పెద్దవరం
పశు సంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, పశువులు కలిగిన లబ్ధిదారులకు మినీ గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడువీరంకి వీరాస్వామిన్ వెల్లడించారు.నందిగామ మండలంలోని తక్కెలపాడు, చెరుకుంపాలెం, పెద్దవరం,గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను శ్రీ వీరాస్వామిన్ ఈరోజు ఉదయం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గరిమిడి శ్రీనివాసరావు, సినీయర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు దాములూరు రామచంద్రరావు , యూనిట్ ఇంచార్జ్ గరిమెడి సురేష్ బాబు, రమేష్, సత్యనారాయణ, అప్పారావు, ప్రభాకర్ రావు , కొత్త నాగభూషణం,తక్కెలపాడు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మార్కపుడి సంగయ్య మరియు చెరుకుంపాలెం ,పెద్దవరం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటూరి సీతారామయ్య, జామలమూడి హనుమంతరావు, గుడ్డుపల్లి కోటేశ్వరరావు, లక్ష్మీ నరసయ్య, కడియాల శేఖర్ ,మీసాల పిచ్చయ్య ,మార్కపుడి వినోద్, నంబూరు లక్ష్మీ నారాయణ, సైదులు ,జనసేన నాయకుడు శ్రీను నాయక్, మిరియాల సత్యనారాయణ ,వీరేంద్ర, వీరయ్య ,కార్యకర్తలు పాల్గొన్నారు.లబ్ధిదారులు గరిమిడి సుబ్బారావు, దాములూరు నరసింహ రావు, జె.రమేష్, బాబు, మిరియాల గోపయ్య, ధనయనాయక్,

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

- జిన్నారం యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు
- వేడుకలో అతిథులుగా పాల్గొన్న జిన్నారం వెంకటేష్ గౌడ్
- ఆల్ ఇండియా సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల శ్రీనివాస్
- నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్



**జిన్నారం, (డైలీ రిపోర్ట్ ) , జనవరి 13:**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో పి.జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజెఆర్ అని , దానికి తోడు తన రాజకీయ జీవితం ఎందరికో ఆదర్శంగా నిలిచిందని నిరుపేదలకు కూడు, గూడు ఎంత అవసరమో గుర్తించి పాపిరెడ్డి నగర్ లో కూడు, గూడు కల్పించిన మహనీయుడని కొనియాడుతూ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాపిరెడ్డి నగర్ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, కే రమేష్, గోపాల్ యాదవ్, బస్వరాజ్, ఎస్ పి రెడ్డి, ఎం కొండల్ రెడ్డి, కుమార్, కుటుంబ రావు, సైదులు కాశీనాథ్, దానయ్య, అనిల్ ఎస్ఎఫ్ఏ నాగేశప్ప, లక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజుకు చేరిన కొండకల్ తాండ గిరిజనుల రిలే దీక్షలు

## శంకర్పల్లి ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలి

-మద్దతు తెలియజేసిన సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**శంకర్పల్లి , (డైలీ రిపోర్ట్ ) , జనవరి 13:**

శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ తాండ గ్రామంలో గిరిజనుల రిలే దీక్షలు మూడవ రోజుకు చేరింది ఈ దీక్షలకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది

ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ కొండకల్ తాండ లో గిరిజనుల భూములు కాజేయాలనీ చూస్తున్న అపర్ణ కంపెనీ, గ్రీన్ మార్క్ కంపెనీ యాజమాన్యాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ భూములు కబ్జా కి గురవుతున్న స్థానిక ఎమ్మార్వో ఏం చేస్తున్నాడని వెంటనే ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కొండకల్ గ్రామానికి చెందిన విక్రం రెడ్డి గిరిజనుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతోటి ఇదంతా జరుగుతుంటే ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ గుడ్డు గుర్రానికి పళ్ళు తోముతుందా అని ఏద్దేవా చేసారు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలనీ లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరో లగచర్ల గా మారకుండా ప్రభుత్వం కబ్జాదారులపై చర్యలు తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొండకల్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుమారుడు వైభవ్ గౌడ్ ప్రత్యేక పూజలు



**శంకర్పల్లి, జనవరి 13 :(డైలీ రిపోర్ట్):**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ కుమారుడు వైభవ్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వైభవ్ గౌడ్ ను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వైభవ్ గౌడ్ మాట్లాడుతూ వెయ్యి ఏళ్ల కిందటి మహిమ గల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. కార్యక్రమంలో మోకిల ఎస్సై కోటేశ్వరరావు, ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఉన్నారు.

## భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**శంకర్పల్లి, జనవరి 13 :(డైలీ రిపోర్ట్):**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భోగి,సంక్రాంతి కనుమ పండుగల హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి. భోగి సంక్రాంతి కనుమ పంటల పండుగలు సమృద్ధి ఆనందానికి ప్రతీక. అందరికి సంతోషాన్ని శ్రేయస్సును, మంచి ఆరోగ్యాన్ని తీసుకురావాలి.ఈ పండుగలు మన సంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి అపారమైన ఉత్సాహంతో మరియు ఆనందత్సవాల్లో జరుపుకుంటారు. సంక్రాంతి వేడుకలు సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యత మరియు సామరస్యాన్ని పెంపొందించే మన ప్రాచీన మహిమానిత్వమైన సాంప్రదాయం సారాంశాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ శుభ సందర్భం ప్రేమ ఆప్యాయత సౌభ్రాతృత్వం గొప్ప ఆలోచనతో మాకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

## భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ బి. సంధ్యారాణి అశోక్ కుమార్



**శంకర్పల్లి, జనవరి 13 :(డైలీ రిపోర్ట్):**

శంకర్పల్లి మున్సిపల్ మరియు మండల ప్రజలకు భోగి,సంక్రాంతి కనుమ పండుగల హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్. భోగి సంక్రాంతి కనుమ పంటల పండుగలు సమృద్ధి ఆనందానికి ప్రతీక. అందరికి సంతోషాన్ని శ్రేయస్సును, మంచి ఆరోగ్యాన్ని తీసుకురావాలి.ఈ పండుగలు మన సంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి అపారమైన ఉత్సాహంతో మరియు ఆనందత్సవాల్లో జరుపుకుంటారు. సంక్రాంతి వేడుకలు సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యత మరియు సామరస్యాన్ని పెంపొందించే మన ప్రాచీన మహిమానిత్వమైన సాంప్రదాయం సారాంశాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ శుభ సందర్భం ప్రేమ ఆప్యాయత సౌభ్రాతృత్వం గొప్ప ఆలోచనతో మాకు స్ఫూర్తినిస్తుందని ఆమె తెలిపారు.

డైలీ రిపోర్ట్ DAILY REPORT
మంగళవారం 14-01-2025

# రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడిగా వాసుదేవ్ కన్నా



శంకర్పల్లి , డైలీ రిపోర్ట్ జనవరి 14

రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడిగా శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన వాసుదేవ్ కన్నా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వాసుదేవ్ కన్నా మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు పని చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనని జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా నియమించినందుకు రాష్ట్ర, జిల్లా, మండల, మున్సిపల్ నాయకులకు వాసుదేవ్ కన్నా కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు శంకర్‌పల్లి అయ్యప్ప ఆలయంలో మకరజ్యోతి దర్శనం



శంకర్పల్లి , డైలీ రిపోర్ట్ జనవరి 14

నేడు శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి అయ్యప్ప ఆలయంలో మకరజ్యోతి సందర్భంగా ప్రత్యేక పూజలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం గం. 9 లకు అభిషేకం, సాయంత్రం గం. 4 లకు భజన, 6.40 లకు మకర జ్యోతి దర్శనం శబరిమల నుండి ప్రత్యక్ష ప్రసారం, 6.45 ఆలయంలో జ్యోతి దర్శనం, 6.50 స్వామివారి ఆభరణ అలంకరణ దర్శనము, పడిపూజ మహోత్సవం ఉంటాయన్నారు. అనంతరం స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహారం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబెర్ గా కొండకల్ గ్రామానికి చెందిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి



శంకర్పల్లి , డైలీ రిపోర్ట్ జనవరి 14

రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబెర్ గా కొండకల్ గ్రామానికి చెందిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు పని చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనని జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా నియమించినందుకు రాష్ట్ర, జిల్లా, మండల, మున్సిపల్ నాయకులకు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బాక్సాఫీస్ వద్ద బాలయ్య దబ్బిడి దిబ్బిడే..



**డైలీ రిపోర్ట్ న్యూస్ డెస్క్ జనవరి130:**

నందమూరి బాలకృష్ణ - డైరెక్టర్ బాబీ కాంబోలో తెరకెక్కిన హై వోల్టేజీ మూవీ డాకు మహారాజ్ (Daaku Maharaaj). ఈ మాస్ యాక్షన్ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టిస్తోంది. అలాగే.. సంక్రాంతి బరిలో నిలిచిన గేమ్ చేంజర్ అనుకున్న స్థాయి రాణించకపోవడంతో డాకు మహారాజ్ దుమ్మురేపుతోంది. ఇక బాలయ్య బాబు యాక్షన్, బాబీ విజన్, తమన్ మ్యూజిక్ కలువడవంతో పాజిటివ్ రివ్యూలు, మౌత్ టాక్‌తో బాలకృష్ణ సాలిడ్ ఓపెనింగ్స్ అందుకున్నాడు

# సంక్రాంతికి వస్తున్నాం



**డైలీ రిపోర్ట్ న్యూస్ డెస్క్ జనవరి 13**

విక్టరీ వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోహీరోయిన్లుగా బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై తెరకెక్కిన హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. సంక్రాంతికి కానుకగా నేడు(మంగళవారం) ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. వాస్తవానికి సంక్రాంతికి ఎన్ని సినిమాల కంటే ఈ సినిమా వెరీ స్పెషల్. తెలుగు/సంక్రాంతి కల్చర్ లో ఎప్పుడో సినిమా భాగమైపోయింది. కుటుంబాలు అన్ని సంక్రాంతికి థియేటర్స్ కి వెళ్లాల్సిందే. ఈ నేపథ్యంలోనే ఫ్యామిలీ ఆడియెన్స్ ఫేవరెట్ హీరో వెంకీ మామ సినిమా అందరిలోనూ మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ప్రీమియర్, బెనిఫిట్ షోస్ చూసిన అభిమానులు ఈ సినిమా గురించి ఏం చెబుతున్నారో ఓ లుక్కేదం.

